క్లుప్తంగా

ఎమ్మెల్యే భూమన పరామర్శ



దినేష్‌కుమార్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

తిరుపతి మంగళం: సీనియర్ జర్నలిస్ట్ ఏఎస్ దినేష్‌కుమార్ మాతృమూర్తి సరస్వతమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం సరస్వతమ్మ కర్మక్రియలు నేపథ్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సీనియర్ జర్నలిస్ట్ దినేష్‌కుమార్ నివాసానికి వెళ్లి సరస్వతమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కుటుంబ కలహాలకు స్వస్తి చెప్పాలి



మాట్లాడుతున్న రాస్ ప్రధాన కార్యదర్శి

తిరుపతి కల్చరల్: నేటి సమాజంలో పెరుగుతున్న కుటుంబ కలహాలకు స్వస్తి చెప్పాలని రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం పిలుపునిచ్చారు. గురువారం రాస్ ప్రధాన కార్యాయలంలో కుటుంబ సలహా కేంద్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక పోకడల కారణంగా వివాహేతర బంధాలు పెరుగుతున్నాయని తెలిపారు. యువ దంపతులలో కలతలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ వ్యవస్థను పటిష్ట పరచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందు కోసం సమాజంలో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రాజెక్టు డైరెక్టర్ వి.నాగరాజు, మానసిక నిపుణుడు డాక్టర్ సుధాకర్‌రెడ్డి న్యాయ నిపుణుడు వీఎస్.రంగనాథం, సభ్యులు జి.సుధారాణి, డాక్టర్ వి.నందిని, వై.అంకమ నాయుడు, సి.బాలాజీరెడ్డి, పి.కవిత పాల్గొన్నారు.

పేదలను హేళన చేస్తే ఖబడ్దార్



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు

తిరుపతి కల్చరల్: బడుగు, బలహీనవర్గాలను వంచిస్తూ వారి ఓట్లతో అధికారం చలాయించిన చంద్రబాబు అగ్రవర్ణ అహంకారంతో పేదలను అవహేళన చేయడం దుర్మార్గమని, పేదలపై తీరు మారకుంటే ఓటుతో భూస్థాపితం చేస్తాం ఖబడ్దార్ అని వైఎస్సార్ సీపీ ఎస్సీ, బీసీ నేతలు హెచ్చరించారు. గురువారం ఓ ప్రవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పేదలపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యాలను వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు తీవ్ర స్థాయిలో ఖండించారు. సొమ్ము ఒకడిది సోకు ఒకరది అన్న చందాన వెన్నుపోటుతో ఎదిగిన చంద్రబాబు గత టీడీపీ హయాంలో పెత్తందారులకు దోచి పెట్టడం తప్ప బడుగు, బలహీన వర్గాలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రస్తుత ఎన్నికల వేళ శ్రీకాకుళం ప్రచార సభలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సభలకు వెళుతున్న వారంతా కూలీలని హేళనగా వ్యాఖ్యానించడం చంద్రబాబు కుల వివక్షతకు నిదర్శనమన్నారు. ఇచ్చిన మాటను నెరవేర్చి తమ నమ్మకాన్ని నిలిపి తమ బతుకులకు వెలుగులు నింపిన జగనన్నకు పేదలు వెన్నంటి నిలిచి మరో సారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దీనిని చూసి ఓర్వలేని చంద్రబాబు, ఓటమి భయంతో ముఖ్యమంత్రిపై, ఆయనకు అండగా నిలిచిన బడుగు, బలహీనవర్గాలపై దుర్మార్గపు మాటలతో విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మస్తానమ్మ, లలితమ్మ, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి చిన రాయుడు, బీసీ సెల్ నాయకుడు నాగేంద్ర, దూదేకుల సంఘం నేత షరీఫ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధి చేశామని నమ్మితేనే ఓట్లు వేయండి..

- ఐదేళ్లల్లో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించిన నాయకుడు జగనన్న
- చంద్రబాబు కుటిల రాజకీయాలకు ప్రజలే స్వస్తి పలుకుతారు
- 32, 33వ డివిజన్ల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



32వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



తిరుపతి 33వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో కరపత్రాలు అందజేసి అభినయ్‌ని గెలిపించాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: ఐదేళ్లల్లో రాష్ట్రంలోని పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందించి జగనన్న మేలు చేశాడని నమ్మితేనే మాకు ఓట్లు వేయండి అంటూ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ప్రజలను కోరారు. తిరుపతి 32, 33వ డివిజన్లలో గురువారం కార్పొరేటర్లు తిరుత్తణి శైలజ, తిరుత్తణి వేణుగోపాల్, దూదికుమారి, దూది శివ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఐదు సంవత్సరాలలో తిరుపతిని అత్యద్భుతంగా తీర్చిదిద్దినందుకు వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'గతంలో మాకు ఓట్లు వేయనివారికి కూడా సంక్షేమ పథకాలు ఇచ్చి ఉంటే మాకు ఓట్లు వేయండి.. 22 మాస్టర్ ప్లాన్ రోడ్లు నచ్చి ఉంటే మాకు ఓట్లు వేయండి..22ఎను ఎత్తివేసి 8వేల కుటుంబాలకు మంచి చేశామని నమ్మితే మాకు ఓట్లు వేయండి.. గంగమ్మగుడి రోడ్డు, సైకిల్ కూడా తిరగడానికి వీలు లేని కొర్లగుంట రోడ్లను అందరికి నచ్చజెప్పి ధైర్యంగా రోడ్లు వేసినందుకు మాకు ఓట్లు వేయండి.. తిరుపతి ఆవిర్భావ దినోత్సవాన్ని ఓ పండుగలా చేశామని భావిస్తే మాకు ఓట్లు వేయండి.. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మజాతరను రాష్ట్ర పండుగగా గుర్తింపు తెచ్చి మేడారం కంటే గొప్పగా జరిపామనుకుంటే మాకు ఓట్లు వేయండి.. తిరుపతిలో నిర్మించిన మాస్టర్‌ప్లాన్ రోడ్లకు మా పేర్లు పెట్టకుండా వేల సంవత్సరాల క్రితం శ్రీవేంకటేశ్వరస్వామికి అనన్య సేవలందించిన మహానుభావుల పేర్లను పెట్టి తిరుపతి ఆధ్యాత్మికతను పెంచినామనుకుంటే మాకు ఓట్లు వేయండి' అంటూ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అభ్యర్థించారు.

ఇంటింటా ఘన స్వాగతం

ప్రచారానికి విచ్చేసిన ఆయనకు ప్రతి ఇంటా హారతులతో స్థానిక మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. తిరుపతి అభివృద్ధితో తాము ఉన్నామని ఎంతో గర్వంగా చెప్పుకుంటున్నామని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. నాయకులు వచ్చి ఓట్లు వేయించుకుని వెళ్లిపోవడం తప్ప తిరుపతి ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి పట్టించుకున్న ఏకైక నాయకుడు, యువకుడు భూమన అభినయ్‌రెడ్డి మాత్రమేనని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేతో వారి సంతోషాన్ని పంచుకున్నారు. వారితో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ జనం మెచ్చే నేత.. జననేత జగనన్నేనని సగర్వంగా చెప్పారు. తిరుపతి అభివృద్ధిని పట్టించుకోని నాయకులు, తిరుపతి ప్రజల సమస్యలు ఏమిటో కూడా తెలియని కూటమి అభ్యర్థిని నగర ప్రజలు పూర్తిగా విస్మరిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఏం చేస్తారో చెప్పకుండా జగనన్నను తిట్టడం, తమ కుటుంబంపై ఆరోపణలు చేయడమే పనిగా కూటమి నేతలు పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. కరోనా సమయంలో ఈ కూటమి నాయకులు ఏమయ్యారని ప్రశ్నించారు. కరోనాతో మృతి చెందిన 280 మృతదేహాలకు తమ చేతులతో ఖననం చేశామని చెప్పారు. ఇలా అనేక సేవలందించిన భూమన కుటుంబానికే నగర ప్రజల మద్దతు ఉందని స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు ఎన్ని కుటిల రాజకీయాలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. రానున్న ఎన్నికల్లో తిరుపతి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన భూమన అభినయ్‌కి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కూటమి నేతల ముడుపుల రాజకీయం



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ

తిరుపతి కల్చరల్: స్వార్థ రాజకీయాలు, స్వలాభాపేక్ష నరనరాన జీర్ణించుకున్న తిరుపతిలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు ఎన్నికల నేపథ్యంలో మరో ముడుపుల రాజకీయాలకు తెరలేపారని వైఎస్సార్ సీపీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో కూటమి నేతల సిగ్గుమాలిన వ్యవహార శైలిపై మండిపడ్డారు. ప్యాకేజీ కోసం రాజకీయం చేసే జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికేతరుడైన ఆరణి శ్రీనివాసులుకు తిరుపతి సీటు ఇచ్చారన్నారు. దీంతో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు వలస వచ్చిన నేత అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించి తాము సహకరించమని భీష్మించుకున్నారని తెలిపారు. ఆరణి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన కూటమి నేతలు ఎంత ముడుపులు తీసుకుని ఊడిగం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అడుగడుగునా బూటకపు మాటలతో, కుట్ర రాజకీయాలు నడిపే కూటమి నేతలు కుమ్మక్కయ్యారని తెలిపారు. తిరుపతి అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమించిన టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిపై వక్రబుద్ధితో విమర్శలు చేయడం వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో భూమన అభినయ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడం తథ్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ నేతలు మోహన్ యాదవ్, చంద్రయ్య, అరుణ్‌యాదవ్, బాబు నాయుడు, లడ్డీ వెంకటేష్, శ్రీను యాదవ్, రమణ, నాగరాజు పాల్గొన్నారు.

మాకొద్దు బాబోయ్ చిత్తూరు సంస్కృతి

- పోలీస్ బారికేడ్లు ధ్వంసం..ఎన్నికల కార్యాలయంపై దాడి
- పోలీసులు, సామాన్యులపై రాళ్ల దాడులు
- నామినేషన్ కేంద్రం వద్ద మద్యం మత్తులో చిత్తూరు కిరాయి మూకల బీభత్సం
- పోలీసులతోపాటు పరుగులు పెట్టిన సొంతపార్టీ పచ్చ తమ్ముళ్లు
- ఆర్‌ఓ కార్యాలయం నుంచి వస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కారుపై రాళ్లు
- హుందాగా వ్యవహరించిన చెవిరెడ్డి
- రక్తగాయాలతో పలువురు ఆసుపత్రుల్లో చికిత్స
- ఆందోళనలో చంద్రగిరి ప్రజలు
- ఎన్నికల కమిషన్ సీరియస్
- నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు





ఆర్‌ఓ కార్యాలయం వద్ద చిత్తూరు నుంచి వచ్చిన టీడీపీ కిరాయి మూకల బీభత్సం

తిరుపతి రూరల్: సహజంగా చంద్రగిరి ప్రజలు ఆధ్యాత్మికత, ప్రశాంత వాతావరణాన్ని కోరుకుంటారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తారు.. ఎవరికి నచ్చిన పార్టీకి వారు పని చేసుకుంటారు... అనంతరం ఎవరి పని వారిది.. ఎవరి జీవితాలు వారివి అన్నట్టుగా ఉంటారు. 2019 ముందు వరకు ఇదే పరిస్థితి. అయితే గత ఎన్నికల ముందు చిత్తూరు నుంచి దిగుమతి అయిన వ్యక్తి చంద్రగిరి రాజకీయాల్లోకి వచ్చాడు. నాటి నుంచి నిత్యం వ్యక్తిగత విమర్శలు చేసుకోవడం, రెచ్చకొట్టే మాటలు మాట్లడడం, భౌతిక దాడులకు తెగబడడం, ఇతర పార్టీల నేతలను హత్య చేసేందుకు రెక్కీలు నిర్వహించడం వంటివి మొదలయ్యాయి. గతంలో ప్రసాద్‌రెడ్డి, దుర్గాప్రసాద్, సీకే బాబు, కఠారి దంపతులపై దాడులు ఇలా చిత్తూరులో ప్రతి నిత్యం ఏదో ఒక చోట భౌతిక దాడుల సంస్కృతి ఉంది. కేవలం ఎన్నికల కోసం చంద్రగిరికి చిత్తూరు నుంచి వచ్చిన వ్యక్తి అక్కడి విష సంస్కృతితో నిత్యం ఆధ్యాత్మిక వాతావరణం, ఎప్పుడు వేలాది మంది భక్తుల దైవనామ స్మరణతో మార్మోగే చంద్రగిరి, తిరుపతి పట్టణాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో చిత్తూరు విష సంస్కృతి మాకొద్దు బాబోయ్ అంటూ చంద్రగిరి ప్రజలు నినదిస్తున్నారు.

పోలీసుల సాక్షిగా... బీభత్సం

ఎన్నికల ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల ఘట్టం రోజు చంద్రగిరి డీఎస్పీ శరత్‌రాజ్‌కుమార్ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే ఎన్నికల నిబంధనలను అతిక్రమించి, బారికేడ్లను ధ్వంసం చేసి ఎన్నికల అధికారి కార్యాలయం ఎదుట బీభత్సం సృష్టించిన వారిపై కఠిన చర్యలకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. సీసీ కెమెరాల ద్వారా అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించే పనిలో ఉన్నారు. చిత్తూరు కిరాయి గూండాలను గుర్తించి, అరెస్ట్ చేసేందుకు ఒక బృందం చిత్తూరు వెళ్తున్నట్లు సమాచారం.

పోలీసుల బారికేడ్లు ధ్వంసం

గురువారం చంద్రగిరి ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థిగా కనీసం నియోజకవర్గంలో సొంత ఇల్లు కూడా లేని చిత్తూరులో నివాసం ఉండే వ్యక్తి నామినేషన్ వేశాడు. ఇప్పటికే మూడుసార్లు నామినేషన్ వేసిన ఆయన మరోసారి కూడా వేసేందుకు తిరుపతిలోని ఆర్‌ఓ కార్యాలయానికి వచ్చాడు. అతనితోపాటు మద్యం మత్తులో ఉన్న చిత్తూరుకు చెందిన కిరాయి మూకలు అన్నమయ్య సర్కిల్‌లోని పోలీస్ బారికేడ్లను ధ్వంసం చేశాయి. ఆర్‌ఓ కార్యాలయం వైపు దూసుకువచ్చారు. పోలీసులను నెట్టివేశారు. వారిని దూషించారు. వాగ్వాదానికి దిగారు. ఎస్ఐపై దాడి చేశారు. దారిలో వెళ్తున్న ముగ్గురు అమాయకులను చితకబాదారు. రాళ్ల వర్షం కురిపించారు. రక్తగాయాలతో ఉన్న బాధితులను రక్షించేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. తీవ్రంగా గాయపడిన వారిని పోలీసుల సాయంతో స్థానికులు తిరుపతి రుయాకు తరలించారు.

ఎన్నికల కమిషన్ సీరియస్

చంద్రగిరి ఆర్‌ఓ కార్యాలయం వద్ద గురువారం చోటుచేసుకున్న బీభత్సం, ఎమ్మెల్యే కారుపై దాడి... అమాయకులను రక్తగాయాలు వచ్చేటట్టుగా కొట్టడం .. రాళ్ల దాడి తదితర ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. అల్లరి మూకలు ఎలా ఎన్నికల అధికారి కార్యాలయం వద్దకు వచ్చారని, పోలీసుల వైఫల్యం ఉందా.... అంటూ జిల్లా ఎస్పీని నివేదిక అడిగినట్లు సమాచారం. అలాగే ఘర్షణ, బీభత్సంపై తక్షణం నివేదిక పంపించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పటికే టీడీపీ కిరాయి మూకలపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు.

హుందాగా వ్యవహరించిన చెవిరెడ్డి

తన తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నామినేషన్ ప్రక్రియలో పాల్గొని, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి తన కారులో బయటకు వస్తున్నాడు. పోలీస్ బారికేడ్లను ధ్వంసం చేసి ఎన్నికల కార్యాలయం ఎదుట గుమికూడిన చిత్తూరు కిరాయి మూకలు ఒక్కసారిగా చెవిరెడ్డి కారును చుట్టిముట్టాయి. మద్యం మత్తులో ఉన్న వారు చేతిలో ఉన్న జెండా కర్రలు, రాళ్లు, బాటిళ్లతో కారుపై కొట్టారు. కారు అద్దాలను పగలగొట్టేందుకు విఫలయత్నం చేశారు. అయినా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎక్కడా సమన్వయం కోల్పోకుండా హుందాగా వ్యవహరించారు. ఆయన తీరుపై సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. చెవిరెడ్డి హుందాగా ఉండబట్టి సరిపోయిందని, లేకుంటే రాష్ట్రంలోనే అత్యంత భద్రత కలిగిన వ్యక్తుల్లో ఒకరైన ఎమ్మెల్యే చెవిరెడ్డి తన కారుపై చిత్తూరు కిరాయి మూకలు దాడి చేస్తున్నప్పుడు ఆయన కనుసైగ చేస్తే అభిమానులు చిత్తూరు వరకు తరిమికొట్టే వాళ్లని టీడీపీ నేతలే చర్చించుకోవడం గమనార్హం. ప్రశాంత చంద్రగిరిలో ఇలాంటి విష సంస్కృతితో కూడిన గూండాగిరి కారణంగానే గతంలో 43 వేల ఓట్ల తేడాతో ఓడిపోయామని, ఇదే కొనసాగిస్తే ఈ సారి 50 వేలతో ఓడిపోయినా ఆశ్చర్యపోనవసరం లేదని టీడీపీ నేతలే చర్చించుకుంటున్నారు.

దేశంలోనే ఆదర్శ నగరంగా తిరుపతి



భారీ జనవాహిని మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూమన అభినయ్

- యువతకు తిరుపతిలోనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా..
- మీ ఇంటి బిడ్డగా మీ సంక్షేమం కోసం పనిచేస్తా..
- కులాలను చూసి కాకుండా అభివృద్ధిని చూసి ఓట్లు వేయండి
- తిరుపతి నగరంలో జనవాహిని మధ్య భూమన అభినయ్ ఎన్నికల ప్రచారం



దివ్యాంగురాలైన చిన్నారిని పలకరిస్తున్న భూమన అభినయ్



అవ్వతో ఆప్యాయ కరచాలనం

తిరుపతి మంగళం: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుపతి పుణ్యక్షేత్రాన్ని దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతానని తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ అన్నారు. గురువారం కార్పొరేటర్లు బసవ గీత, కుడితి సుబ్రమణ్యం, తిరుత్తణి శైలజ ఆధ్వర్యంలో తిరుపతి బొమ్మగుంట సమీపంలోని రామచంద్ర పుష్కరిణి వద్ద నుంచి పట్నూలువీధి, ఓల్డ్ మెటర్నిటీ ఆసుపత్రి సర్కిల్ మీదగా రామకృష్ణా డీలక్స్, నెహ్రూనగర్ వరకు వేలాది మంది జనవాహిని మధ్య భూమన అభినయ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా స్థానిక ప్రజలు, మహిళలు హారతులు పట్టి నీరాజనం పలికారు. యువతతోపాటు స్థానిక ప్రజలు సైతం అభినయ్‌తో సెల్ఫీలు దిగడానికి ఎగబడ్డారు. అనంతరం ఎన్నికల కరపత్రాలను స్థానిక ప్రజలకు పంచారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలోనే ఎవ్వరికీ సాధ్యంకాని విధంగా సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నాయకుడు జగనన్న అని కొనియాడారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి జీవితానికి భరోసా అయ్యాయన్నారు. అందుకే జగనన్నను పేదలంతా గుండెల్లో పెట్టుకున్నారని, రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా జగనన్నకు మద్దతుగా ఉండి కూటమిని కూల్చుతారన్నారు. తిరుపతిలో గత పాలకులు ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా గత రెండేళ్లల్లోనే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపానని సగర్వంగా చెప్పారు. యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు పోకుండా తిరుపతిలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఐటీ కంపెనీలను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కులాలను చూసి కాకుండా తిరుపతిలో చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో తిరుపతి ప్రజలంతా తనకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. రుయా వర్కింగ్ కమిటీ చైర్మన్ బండ్ల చంద్రశేఖర్ రాయల్, తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపీయాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుబాల, కో-ఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాషా, బొమ్మగుంట రవి, చిరంజీవి, ఎన్వీ సురేష్‌రాయల్, బాలసుబ్రమణ్యం, షేషగిరిరావు, ఇమ్రాన్, బాలాజి, ఆనందరాయల్, కోదండ, కేఎం కిరణ్, నైనార్ శేఖర్, శివ పాల్గొన్నారు.





అభినయ్‌తో సెల్ఫీలు దిగుతున్న విద్యార్థినులు, యువత

వలంటీర్ల రాజీనామా



14వ డివిజన్‌లో 13మంది వార్డు వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, డివిజన్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లు రాజీనామా చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపు కోసం పని చేస్తామని ప్రకటించారు. – తిరుపతి తుడా

శ్రీచైతన్య విజయకేతనం



విద్యార్థులతో శ్రీచైతన్య ఏజీఎం, డీన్‌లు

తిరుపతి ఎడ్యుకేషన్: ఐఐటీ–జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు వివిధ కేటగిరీల్లో జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారని ఆ విద్యాసంస్థ ఏజీఎం బీవీ ప్రసాద్ తెలిపారు. ఈ ఫలితాల్లో బి.హరికృష్ణ నాయక్ 309, పి.నిఖిల్ 333, వైఎల్.కుమార్ రెడ్డి 562, పీఎల్.కుశల్ 683, రోహిత్ 975, ఏ.ఉజ్వల్‌కుమార్ 1,042, మహితాచౌదరి 1,087, ఏ.ప్రేమానందరెడ్డి 1,149, జి.యశ్వంత్‌సాయి 1,340, కె.జ్యోష్ణ 1,540, ఎ.గణేష్‌కుమార్‌రెడ్డి 1,826, పి.మహిత 1,960, పి.శివచరణ్ 2,216, ఎస్.సాహిత్య 3,277, టి.వేనికా చౌదరి 4,696, ఏ.తేజస్విని 4,704, టి.పవిత్ర 4,930 అత్యుత్తమ జాతీయ స్థాయి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ ఫలితాల్లో 115మందికిపైగా విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించే ర్యాంకులు సాధించారని, అలాగే 405 మంది విద్యార్థులు ఐఐటీ–జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని పేర్కొన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆ విద్యాసంస్థ డీన్‌లు కేఎల్‌జీ ప్రసాద్, రామమోహన్‌రావు, బి.సంపత్‌కుమార్ అభినందించారు.

ప్రతిభ చాటిన అకార్డ్

తిరుపతి ఎడ్యుకేషన్: ఐఐటీ–జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో అకార్డ్ స్కూల్ విద్యార్థి కె.జ్ఞానదీప్ 99.96 పర్సంటైల్ స్కోరు సాధించి ప్రతిభ చాటాడు. అలాగే వివిధ కేటగిరిలో మరో 24మంది విద్యార్థులు ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించినట్లు ఆ పాఠశాల యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది.

నారాయణ ప్రభంజనం



జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న డీజీఎం, డీన్



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో డీజీఎం

తిరుపతి ఎడ్యుకేషన్: ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలకు ఎన్‌టీఏ నిర్వహించిన రెండు విడతల ఐఐటీ–జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలు గురువారం వెలువడ్డాయి. ఈ పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు ఓపెన్, వివిధ కేటగిరీల్లో అత్యుత్తమ పర్సంటైల్ స్కోరు సాధించి జాతీయ స్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. రాయపాటి పుష్కర్ 300కు 291మార్కులతో 99.99 పర్సంటైల్ స్కోరు సాధించి జాతీయ స్థాయి ఓపెన్ కేటగిరిలో 225వ ర్యాంకు సాధించాడు. జి.జోష్మిత 224మార్కులు సాధించి ఫిజికల్లీ చాలెంజ్‌డ్ కేటగిరిలో జాతీయ స్థాయి 8వ ర్యాంకు సాధించారు. వీరితోపాటు వివిధ కేటగిరీల్లో దినేష్ ప్రసాద్ 253, జస్వంత్ 255, హితేష్ రాహుల్ 274, వివేకానందరెడ్డి 285, మునివెంకటరెడ్డి 324, ప్రకాష్ 384, సాయిప్రసన్న 512, మైత్రిశ్రీ 553, తన్మయి కృష్ణ 608 తదితరులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు ఆ విద్యాసంస్థ డీజీఎం కొండలరావు తెలిపారు. వీరితోపాటు పలువురు విద్యార్థులు ఎన్ఐటీలో ప్రవేశాలతోపాటు ఐఐటీ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను డీన్ ఎ.శ్రీనివాసరావు, అధ్యాపకులు అభినందించారు.

సత్తా చాటిన శ్రీధర్స్ అకాడమీ

తిరుపతి ఎడ్యుకేషన్: ఐఐటీ–జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో తిరుపతి ఏఐఆర్ బైపాస్‌రోడ్డులోని శ్రీధర్స్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభ చాటారని అకాడమీ చైర్మన్ మద్దినేని శ్రీధర్ తెలిపారు. ఈ ఫలితాల్లో మిథున్ చాంద్ 2043వ ర్యాంకు, కె.హర్షవర్ధన్ రెడ్డి 5,641, పి.జగత్‌కుమార్ 6,315, ఎస్.వంశీకృష్ణారెడ్డి 8,700, వి.సిద్దార్థరెడ్డి 11,549, ఎంఎస్.లిపిత 15,371 ర్యాంకులను సాధించారని తెలిపారు. వీరితో పాటు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు 42మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీధర్స్ అకాడమీ చైర్మన్ మద్దినేని శ్రీధర్

క్లుప్తంగా

సిద్ధార్థ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన



సిద్ధార్థ కళాశాలలో పోటెన్య–2కే24 ప్రదర్శనలో చైర్మన్ కొండారెడ్డి

తిరుపతి రూరల్: సీగొల్లపల్లిలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన పోటెన్య–2కే24 ఎగ్జిబిషన్‌కు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కళాశాల చైర్మన్ వై.కొండారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ప్రకృతిలో దాగి ఉన్న అనేక రహస్యలను ఛేదించి, మానవాళికి ఉపయోగపడే ఆవిష్కరణలకు ఇంజినీరింగ్ విద్యార్థులు పూనుకోవాలని కళాశాల చైర్మన్ కొండారెడ్డి పిలుపునిచ్చారు. అద్భుత ప్రదర్శనలను ఏర్పాటు చేశారని ఈఈఈ విభాగాధిపతి బాలసుబ్రమణ్యంను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవేంద్రనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోహిత్‌రెడ్డి గెలుపు కోసం...

– అలిపిరిలో టెంకాయలు కొట్టిన తుంటి సుధాయాదవ్



కొబ్బరికాయలు కొడుతున్న నాయకులు

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అఖండ మెజారిటీతో గెలుపొందాలని గురువారం మంగళంకు చెందిన వైఎస్‌ఆర్ సీపీ నాయకుడు తుంటి సుధాయాదవ్ ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద 501 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. తుంటి సుధాయాదవ్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న చెవిరెడ్డి కుటుంబానికి ప్రజలు మద్దతుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలనగర్ గ్రామపంచాయతీ నాయకులు గుండ్రాజు శివశంకర్ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్‌ఆర్ సీపీ నేతలను, కార్యకర్తలను రెచ్చగొడుతున్న టీడీపీ శ్రేణులు



పోలీసులతో వాగ్వాదానికి దిగిన టీడీపీ శ్రేణులు



దాడులకు తెగబడుతున్న టీడీపీ కిరాయి మూకలను అడ్డుకుంటున్న పోలీసులు

మాకొద్దు బాబోయ్ చిత్తూరు సంస్కృతి

- పోలీస్ బారికేడ్లు ధ్వంసం.. ఎన్నికల కార్యాలయంపై దాడి
- పోలీసులు, సామాన్యులపై రాళ్ల దాడులు
- నామినేషన్ కేంద్రం వద్ద మద్యం మత్తులో చిత్తూరు కిరాయి మూకల బీభత్సం
- పోలీసులతోపాటు పరుగులు పెట్టిన సొంతపార్టీ పచ్చ తమ్ముళ్లు
- ఎన్నికల అధికారి కార్యాలయంలో నుంచి వస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కారుపై రాళ్లు
- హుందాగా వ్యవహరించిన చెవిరెడ్డి
- రక్తగాయాలతో పలువురు ఆసుపత్రుల్లో చికిత్స
- ఆందోళనలో చంద్రగిరి ప్రజలు
- ఎన్నికల కమిషన్ సీరియస్
- నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు



టీడీపీ కిరాయి మూకలను అదుపు చేస్తున్న పోలీసులు

తిరుపతి రూరల్: సహజంగా చంద్రగిరి ప్రజలు ఆధ్యాత్మికత, ప్రశాంత వాతావరణాన్ని కోరుకుంటారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తారు.. ఎవరికి నచ్చిన పార్టీకి వారు పని చేసుకుంటారు... అనంతరం ఎవరి పని వారిది.. ఎవరి జీవితాలు వారివి అన్నట్టుగా ఉంటారు. 2019 ముందు వరకు ఇదే పరిస్థితి. అయితే గత ఎన్నికల ముందు చిత్తూరు నుంచి దిగుమతి అయిన వ్యక్తి చంద్రగిరి రాజకీయాల్లోకి వచ్చాడు. నాటి నుంచి నిత్యం వ్యక్తిగత విమర్శలు చేసుకోవడం, రెచ్చకొట్టే మాటలు మాట్లడడం, భౌతిక దాడులకు తెగబడడం, ఇతర పార్టీల నేతలను హత్య చేసేందుకు రెక్కీలు నిర్వహించడం వంటివి మొదలయ్యాయి. గతంలో ప్రసాద్‌రెడ్డి, దుర్గాప్రసాద్, సీకే బాబు, కఠారి దంపతులపై దాడులు ఇలా చిత్తూరులో ప్రతి నిత్యం ఏదో ఒక చోట భౌతిక దాడుల సంస్కృతి ఉంది. కేవలం ఎన్నికల కోసం చంద్రగిరికి చిత్తూరు నుంచి వచ్చిన వ్యక్తి అక్కడి విష సంస్కృతితో నిత్యం ఆధ్యాత్మిక వాతావరణం, ఎప్పుడు వేలాది మంది భక్తుల దైవనామ స్మరణతో మార్మోగే చంద్రగిరి, తిరుపతి పట్టణాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో చిత్తూరు విష సంస్కృతి మాకొద్దు బాబోయ్ అంటూ చంద్రగిరి ప్రజలు నినదిస్తున్నారు.

పోలీసుల బారికేడ్లు ధ్వంసం

గురువారం చంద్రగిరి ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థిగా కనీసం నియోజకవర్గంలో సొంత ఇల్లు కూడా లేని చిత్తూరులో నివాసం ఉండే వ్యక్తి నామినేషన్ వేశాడు. ఇప్పటికే మూడుసార్లు నామినేషన్ వేసిన ఆయన మరోసారి కూడా వేసేందుకు తిరుపతిలోని ఆర్‌డీఓ కార్యాలయానికి వచ్చాడు. అతనితోపాటు మద్యం మత్తులో ఉన్న చిత్తూరుకు చెందిన కిరాయి మూకలు అన్నమయ్య సర్కిల్‌లోని పోలీస్ బారికేడ్లను ధ్వంసం చేశాయి. ఆర్‌డీఓ కార్యాలయం వైపు దూసుకువచ్చారు. పోలీసులను నెట్టివేశారు. వారిని దూషించారు. వాగ్వాదానికి దిగారు. ఎస్‌ఐపై దాడి చేశారు. దారిలో వెళ్తున్న ముగ్గురు అమాయకులను చితకబాదారు. రాళ్ల వర్షం కురిపించారు. రక్తగాయాలతో ఉన్న బాధితులను రక్షించేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. తీవ్రంగా గాయపడిన వారిని పోలీసుల సాయంతో స్థానికులు తిరుపతి రుయాకు చికిత్స నిమిత్తం తరలించారు.

పోలీసుల సాక్షిగా... బీభత్సం

ఎన్నికల ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల ఘట్టం గురువారం చివరిరోజు. ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్‌కు వచ్చే అవకాశం ఉండడంతో చంద్రగిరి డీఎస్పీ శరత్‌రాజ్‌కుమార్ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే ఎన్నికల నిబంధనలను అతిక్రమించి, బారికేడ్లను ధ్వంసం చేసి ఎన్నికల అధికారి కార్యాలయం ఎదుట బీభత్సం సృష్టించిన వారిపై కఠిన చర్యలకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే సీసీ కెమెరాల ద్వారా అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించే పనిలో ఉన్నారు. చిత్తూరు కిరాయి గూండాలను గుర్తించి, అరెస్ట్ చేసేందుకు ఒక బృందం చిత్తూరు వెళ్తున్నట్లు సమాచారం.

ఎన్నికల కమిషన్ సీరియస్

చంద్రగిరి ఆర్‌డీఓ కార్యాలయం వద్ద గురువారం చోటుచేసుకున్న బీభత్సం, ఎమ్మెల్యే కారుపై దాడి... అమాయకులను రక్తగాయాలు వచ్చేటట్టుగా కొట్టడం.. రాళ్ల దాడి తదితర ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. అంతమంది అల్లరి మూకలు ఎలా ఎన్నికల అధికారి కార్యాలయం వద్దకు వచ్చారని, పోలీసుల వైఫల్యం ఉందా.... అంటూ జిల్లా ఎస్పీని నివేదిక అడిగినట్లు సమాచారం. అలాగే ఘర్షణ, బీభత్సంపై తక్షణం నివేదిక పంపించాలంటూ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిసింది. ఈ ఘటనలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులకు రంగం సిద్ధం చేస్తున్నారు.

హుందాగా వ్యవహరించిన చెవిరెడ్డి

తన తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నామినేషన్ ప్రక్రియలో పాల్గొని, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి తన కారులో బయటకు వస్తున్నాడు. పోలీస్ బారికేడ్లను ధ్వంసం చేసి ఎన్నికల కార్యాలయం ఎదుట గుమికూడిన చిత్తూరు కిరాయి మూకలు ఒక్కసారిగా చెవిరెడ్డి కారును చుట్టిముట్టాయి. మద్యం మత్తులో ఉన్న వారు చేతిలో ఉన్న జెండా కర్రలు, రాళ్లు, బాటిళ్లతో కారుపై కొట్టారు. కారు అద్దాలను పగలగొట్టేందుకు విఫలయత్నం చేశారు. అయినా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎక్కడా సమన్వయం కోల్పోకుండా హుందాగా వ్యవహరించారు. ఆయన తీరుపై సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. చెవిరెడ్డి హుందాగా ఉండబట్టి సరిపోయిందని, లేకుంటే రాష్ట్రంలోనే అత్యంత భద్రత కలిగిన వ్యక్తుల్లో ఒకరైన ఎమ్మెల్యే చెవిరెడ్డి తన కారుపై చిత్తూరు కిరాయి మూకలు దాడి చేస్తున్నపుడు ఆయన కనుసైగ చేస్తే అభిమానులు చిత్తూరు వరకు తరిమికొట్టేవాళ్లని టీడీపీ నేతలే చర్చించుకోవడం గమనార్హం. ప్రశాంత చంద్రగిరిలో ఇలాంటి విష సంస్కృతితో కూడిన గూండాగిరి కారణంగానే గతంలో 43 వేల ఓట్ల తేడాతో ఓడిపోయామని, ఇదే కొనసాగిస్తే ఈ సారి 50 వేలతో ఓడిపోయినా ఆశ్చర్యపోనవసరం లేదని టీడీపీ నేతలే చర్చించుకుంటున్నారు.





తిరుపతి ఆర్‌డీఓ కార్యాలయం వద్ద చిత్తూరు నుంచి వచ్చిన టీడీపీ కిరాయి మూకల బీభత్సం దృశ్యాలు



జెండా కర్రలతో దాడులకు దిగుతున్న టీడీపీ కిరాయి మూకలు



ర్యాలీలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభివాదం



డ్రోన్‌తో పూలవర్షం

గుండెల నిండా అభిమానం



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ర్యాలీకి గజమాలలతో స్వాగతం



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి, మోహిత్‌రెడ్డి

- చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నామినేషన్
- వేలాదిగా హాజరైన వైఎస్‌ఆర్ సీపీ శ్రేణులు, అభిమానులు
- రహదారి నుంచి టవర్‌క్లాక్ సెంటర్‌కు రెండు గంటలకు పైగా సమయం
- చిందులేసిన సోదరుడు హర్షిత్‌రెడ్డి, అభిమానులు

చంద్రగిరి: తమ అభిమాన యువ నాయకుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేయడంతో చంద్రగిరి అభిమానులతో నిండుకుండను తలపించింది. నేల ఈనిందా.. అన్న రీతిలో ప్రజలు గుండెల నిండా అభిమానంతో నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. ముందుగా చంద్రగిరి నాగాలమ్మ ఆలయం వద్ద సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలను నిర్వహించి అక్కడ నుంచి భారీ సంఖ్యలో చేరుకున్న అభిమానుల మధ్య ర్యాలీగా బయల్దేరారు. ఆలయం నుంచి చంద్రగిరి టవర్‌క్లాక్ సర్కిల్‌కు చేరుకోవడానికి రెండు గంటలకు పైగా సమయం పట్టింది.



అభిమానులతో కలసి హర్షిత్‌రెడ్డి చిందులు

అడుగడుగునా అభిమానం

తమ ప్రజా నాయకులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి ర్యాలీగా వెళ్తుండడంతో అభిమానులు తమ అభిమానం చాటారు. అడుగడుగునా జన నీరాజనాలు, కర్పూర హారతులు, గుమ్మడికాయలతో దిష్టి తీస్తూ జేజేలు పలికారు. నాయకా... నీ విజయాన్ని ఆపేదేవరంటూ ఆశీర్వచనాలను అందజేశారు. ర్యాలీలో చెక్క భజనలు, కోలాటాలు, కేరళ వాయిద్యాలు, డీజే పాటలు, కళాజాత ప్రదర్శనలతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి విజయోత్సవ కార్యక్రమాన్ని తలపించింది.

చిందులేసిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి వెళ్తున్న సమయంలో ఆయన సోదరుడు, యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరయ్యారు. అన్నయ్య ర్యాలీ లో వాహనానికి ముందు కార్యకర్తలతో నడుచుకుంటూ ముందుకు సాగాడు. అభిమానులతో కలసి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, మేనమామ కేశవులురెడ్డి డ్యాన్సులు వేస్తూ కేడర్, పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు.



మాతృమూర్తి చెవిరెడ్డి లక్ష్మి నుంచి ఆశీర్వాదాలు అందుకుంటూ...



నాగాలమ్మ ఆలయంలో పూజలు



కరుణాకరరెడ్డి ఆశీస్సులు అందుకుంటూ...



జనంలో ఒక్కరిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తల్లి చెవిరెడ్డి లక్ష్మి